సాక్షి అనంతపురం

ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



చీనీ టన్ను రూ.24,500
అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.24,500 పలికాయి. మార్కెట్‌కు 268 టన్నుల చీనీకాయలు అమ్మకానికి వచ్చాయి.



టమాట కిలో రూ.8.50
కక్కలపల్లి మండీలో శనివారం కిలో టమాట గరిష్ట ధర రూ.8.50 పలికింది. కనిష్టం రూ.2, సరాసరిన రూ.4.50 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
35.7°/21.5°
జిల్లాలో శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది.

పాపం పండింది!

- టీడీపీ హయాంలో అనేక స్కామ్‌లు
- తవ్వితే కొండంత అవినీతి బయటకు
- అడ్డంగా దొరికినా బుకాయింపు
- పూర్తి ఆధారాలతోనే బాబు అరెస్టు
- వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధుల స్పష్టీకరణ

రాప్తాడురూరల్: అధికారం అడ్డుపెట్టుకుని చంద్రబాబు అనేక స్కాంలు చేశారని, అందులో ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరిట సాగిన నిధుల మళ్లింపు ఒకటని, ఎట్టకేలకు పాపం పండి అరెస్టయ్యారని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కాంలో చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడంపై శనివారం అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు.

స్కిల్డ్ క్రిమినల్ చంద్రబాబు..
స్కిల్ డెవలప్‌మెంట్ కింద విద్యార్థులు, నిరుద్యోగులకు శిక్షణ పేరుతో చంద్రబాబు నిధులు దోపిడీ చేశారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. 2014 నుంచి 2019 వరకు జరిగిన వాటిలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ అతిపెద్దదన్నారు. షెల్ కంపెనీల ద్వారా రూ.371 కోట్లను మళ్లించారని, ఇందులో అంతిమ లబ్ధిదారుడు చంద్రబాబు అని విచారణలో తేలిందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక బటన్ నొక్కితే పేదల ఖాతాల్లో నిధులు జమ అవుతుంటే.. చంద్రబాబు పాలనలో బటన్ నొక్కితే నిధులన్నీ తిరిగి ఆయన ఖాతాలోకే వచ్చాయనడానికి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామే నిదర్శనమన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, చిత్రంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పైలా

సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం..
స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ అయిన చంద్రబాబు సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, వెంటనే డిటైన్ చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లు, అమరావతిలో భవన నిర్మాణాల టెండర్లను దక్కించుకున్న సంస్థలూ కమీషన్ల రూపంలో చంద్రబాబుకు వాటాలు ఇచ్చాయన్నారు. ఇన్నాళ్లూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని స్టేలు తెచ్చుకుంటూ బయటపడుతూ వచ్చారన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపితే మరిన్ని కుంభకోణాలు వెలుగులోకి వస్తాయన్నారు.

చంద్రబాబు చట్టాలకు అతీతమా?..
వంద బరిగొడ్లను తిన్న రాబందు ఒక్క గాలి వానకు నేల కూలిన చందంగా... చంద్రబాబు అనే రాబందు అనేక నేరాలు చేసి సీఐడీ పోలీసులకు దొరికిపోయారని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు చట్టాలకు అతీతం అనే భ్రమలో టీడీపీ శ్రేణులు ఉన్నాయన్నారు. దేశమంతా వర్తించే ఐపీసీ చంద్రబాబుకు వర్తించదా? చంద్రబాబు ఇరుక్కున్న కేసు విషయంపై చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష అనుభవించక తప్పదన్నారు. రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

అభద్రతాభావంతోనే రెచ్చగొడుతున్నారు..
టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన దోపిడీ రాష్ట్రమంతా తెలుసని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కదేమోనన్న అభద్రతాభావంతో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లి రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్నారన్నారు. అట్టడుగు వర్గాలను సైతం గుర్తించి రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని, తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

చంద్రబాబు నిప్పు కాదు తుప్పు అని తేలింది..
స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో సీఐడీ పోలీసులు చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తెలిపారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు సాక్ష్యాధారాలతో అడ్డంగా దొరికిపోయారన్నారు. ప్రతిసారీ తాను నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు ఈరోజు తుప్పు అని తేలిపోయిందన్నారు. అక్రమ అరెస్ట్ అంటూ సానుభూతి కోసం టీడీపీ నేతలు పాకులాడుతున్న విషయాన్ని ప్రజలు కూడా గమనించాలన్నారు. సమావేశంలో ఏడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరా, వైఎస్సార్‌సీపీ నాయకులు ధనుంజయయాదవ్, తాటిచెర్ల నాగేశ్వరరెడ్డి, ఆలమూరు శ్రీనివాస రెడ్డి, మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి, ఓబుగారి హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ నిరూపించుకో..

గుంతకల్లు/గుత్తి: నిప్పులాంటి మనిషి, మచ్చలేని నాయకుడు అని చెప్పుకునే చంద్రబాబు తన నిజాయితీ నిరూపించుకునే సమయం వచ్చిందని అనంతపురం ఎంపీ రంగయ్య, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గుంతకల్లు, గుత్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రంగయ్య మాట్లాడుతూ దర్యాప్తు సంస్థల వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి కాబట్టే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేయగలిగారన్నారు. ఓ ప్రైవేట్ విదేశీ సంస్థ 90 శాతం నిధులు అంటే దాదాపు రూ.3వేల కోట్లు ఏపీకి ఉచితంగా ఇస్తామని చెప్పారని.. నాటి సీఎం చంద్రబాబు రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులు విడుదల చేశారన్నారు. ఎలాంటి ఒప్పందం లేకుండానే ప్రభుత్వ నిధులు నేరుగా విడుదల చేయడంపై అనుమానం రావడంతో సీఐడీ దర్యాప్తులో భాగంగా తీగలాగితే బాబు బండారం బయటపడి అరెస్టుకు దారితీసిందన్నారు.


ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే వైవీఆర్

చట్టానికి అందరూ సమానులే
లోతుగా దర్యాప్తు చేశాకే చంద్రబాబును అరెస్టు చేశారు తప్ప.. రాష్ట్ర ప్రభుత్వం కక్షకట్టి చేసిన పని కాదని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. సీమెన్స్ సంస్థ పేరిట జరిపిన ఒప్పందంలో నిజాయితీ లేకపోవడం, చంద్రబాబుకు చెందిన బినామీ అకౌంట్లలో డబ్బు జమ కావడం, ఆ అకౌంట్ల నుంచి తిరిగి చంద్రబాబు అకౌంట్లకు చేరిందని కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలో బయటపడిందన్నారు. చట్టానికి అందరూ సమానులే అన్న విషయం తెలుసుకోవాలన్నారు. దీనికి రాజకీయ రంగు పులమడం సమంజసం కాదన్నారు.

డిగ్రీ ఆరో సెమిస్టర్ 'సప్లి' ఫలితాల విడుదల

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ ఆరో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జ్ఞానభూమి పోర్టల్‌లో అందుబాటులో ఫలితాలు చూసుకోవచ్చన్నారు. మొత్తం 3,670 మంది పరీక్షలు రాయగా, 2,859 (77.90 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బీఏలో 182 మందికి 121 మంది (66.48 శాతం), బీకాంలో 1,474 మందికి 1,049 (71.71 శాతం), బీబీఏలో 62 మందికి 44 మంది (70.97 శాతం), బీఎస్సీలో 1,952 మందికి 1,645 మంది (84.27 శాతం) ఉత్తీర్ణత సాధించారు. రీ వాల్యుయేషన్ దరఖాస్తుకు ఈ నెల 25 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌లో 12,531 కేసుల పరిష్కారం

అనంతపురం: జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 12,531 కేసులకు న్యాయమూర్తులు పరిష్కారం చూపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వ్యాప్తంగా మొత్తం 22 బెంచులు నిర్వహించారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు 9,823, సివిల్ కేసులు 137, ప్రీ లిటిగేషన్ కేసులు, మున్సిపల్ టాక్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు 2,502, మోటర్ వాహన ప్రమాద పరిహార కేసులు 69 పరిష్కారమయ్యాయి. ప్రమాద కేసుల్లో రూ.4,19,27,000ను కక్షిదారులకు పరిహారంగా ఇప్పించేలా రాజీ కుదిర్చారు. సివిల్ కేసుల్లో రూ.2,08,13,823ను కక్షిదారుల మధ్య రాజీ ప్రకారం అందించారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణను జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి గరికపాటి దీనబాబు పర్యవేక్షించారు.



అనంతపురం కోర్టులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

ఓట్ల తొలగింపులో తప్పిదాలు లేవు

- పునఃపరిశీలనలో నిగ్గుతేల్చిన అధికారులు
- 96,153 ఓట్లు నిబంధనల మేరకే తొలగింపు
- రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అధికార యంత్రాంగం నివేదిక

అనంతపురం అర్బన్: ఓట్ల తొలగింపుల్లో ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోలేదని పునఃపరిశీలనలో అధికారులు నిగ్గుతేల్చారు. తొలగించిన 96,153 ఓట్లు అన్నీ నిబంధనల ప్రకారమే జరిగినట్లుగా నిర్ధారించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి జిల్లా అధికార యంత్రాంగం నివేదిక పంపించారు. ఓట్ల తొలగింపులో అవకతవకలు జరిగాయంటూ రాజకీయ పార్టీలు పోటాపోటీగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేశాయి. ఈ నేపథ్యంలో 2022 జనవరి 6 నుంచి ఈ ఏడాది ఆగస్టు 9 వరకు తొలగించిన ఓట్లపై పునఃపరిశీలన చేయాలని ఆదేశిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తొలగించిన ఓట్లను గత నెల 26 నుంచి ఈ నెల 7 వరకు పునఃపరిశీలన చేశారు. ప్రతి తొలగింపునూ బీఎల్‌ఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులు ర్యాండమ్‌గా చెక్ చేశారు. ఏఈఆర్‌ఓ నియోజకవర్గ పరిధిలో 1,000 తొలగింపులు, ప్రత్యేక అధికారి 500 తొలగింపులు, కలెక్టర్ ప్రతి నియోజకవర్గ పరిధిలో 100 తొలగింపులను పరిశీలించారు.


కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో ఓట్ల తొలగింపులను పునఃపరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి (ఫైల్)

సక్రమమేనని నిర్ధారణ..
జిల్లాలో 2022 జనవరి 6 నుంచి ఈ ఏడాది ఆగస్టు 9 వరకు తొలగించిన 96,153 ఓట్లన్నీ నిబంధనల ప్రకారమే జరిగినట్లు పునఃపరిశీలనలో అధికారులు నిర్ధారించారు. మొత్తం తొలగించిన ఓట్లలో మరణించిన వారు 9,279 మంది ఉన్నారు. పీఎస్‌ఈ (ఫొటో సిమిలర్ ఎంట్రీ), డీఎస్‌ఈ (డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీ) ఓట్లు 76,858 ఉన్నాయి, ఇక షిఫ్టింగ్ ఓట్లు 10,015 ఉన్నట్లు పునఃపరిశీలనలో గుర్తించారు. ఈ మేరకు నియోజకవర్గం వారీగా ఓట్ల తొలగింపు నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించారు.

క్లుప్తంగా

బ్యాంకు ఖాతాలో నగదు మాయం


బాధితుడు చిన్న వండ్రప్ప

బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హొన్నూరుకు చెందిన ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి డబ్బు మాయమైంది. బాధితుడి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గుడ్డి వండ్రయ్య గారి చిన్న వండ్రప్పకు గ్రామంలోని కెనరా బ్యాంకులో ఖాతా ఉంది. అందులోని రూ.60 వేలలో, ఈ ఏడాది జనవరి 25న రూ.10 వేలు డ్రా చేశారు. తర్వాత వినియోగించనేలేదు. రెండు రోజుల క్రితం నగదు అవసరమై బ్యాంకుకు వెళ్లగా, ఖాతాలో నగదు లేదని సిబ్బంది చెప్పారు. జనవరి 25న రూ. 10 వేల చొప్పున రెండు సార్లు, 26న రూ. 10 వేల చొప్పున మూడు సార్లు ఇలా మొత్తం రూ. 50 వేలు డ్రా అయిందని తెలిపారు. తన ప్రమేయం లేకుండానే ఇలా జరగడంతో బాధితుడు షాక్‌కు గురయ్యారు. బ్యాంకు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చిన్న వండ్రప్ప తెలిపారు.

ఎంఈఓల సంఘం తాత్కాలిక అధ్యక్షుడిగా సత్యనారాయణ


సత్యనారాయణ


వెంకటరమణనాయక్

రాప్తాడురూరల్: అనంతపురం ఉపాధ్యాయ భవనంలో శనివారం మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈఓ) సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దు చేసి తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నార్పల ఎంఈఓ కృష్ణయ్య, రాష్ట్ర ప్రతినిధిగా అనంతపురం ఎంఈఓ వెంకటస్వామి, అధ్యక్షుడిగా పామిడి–2 ఎంఈఓ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గార్లదిన్నె ఎంఈఓ–2 టి. వెంకటరమణనాయక్, కోశాధికారిగా ఆత్మకూరు ఎంఈఓ నరసింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లుగా గుత్తి ఎంఈఓ బి.రవినాయక్, తాడిపత్రి ఎంఈఓ–2 రామగోవింద్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వజ్రకరూరు ఎంఈఓ–2 యు.తిమ్మప్ప, మహిళా ప్రతినిధిగా యాడికి ఎంఈఓ–2 ధనలక్ష్మీ, టెక్నికల్ అడ్వయిజర్‌గా కంబదూరు ఎంఈఓ–2 మదన్‌మోహన్‌ను ఎన్నుకున్నారు.

మాకెందుకు 'బాబూ..!'

- 'స్కిల్' కుంభకోణంలో చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నిరసనలు
- పెద్దగా పట్టించుకోని జనం, స్పందించని టీడీపీ కార్యకర్తలు
- యథావిధిగా ఆర్టీసీ బస్సుల రాకపోకలు


తాడిపత్రిలో నిరసన ఇలా..


అనంతపురంలో యథావిధిగా బస్సుల రాకపోకలు

అనంతపురం శ్రీకంఠం సర్కిల్/ సెంట్రల్: 'నన్ను అరెస్టు చేస్తారు మహాప్రభో.. ధర్నాలు చేసి మద్దతు తెలపండి' అని రెండు రోజుల క్రితం స్వయంగా ఆయనే విజ్ఞప్తి చేశారు. రచ్చ చేయండి.. అగ్గి రాజేయండి అని పరోక్షంగా సంకేతాలు కూడా ఇచ్చారు. ఆయన చెప్పినట్టు అరెస్టయితే జరిగింది కానీ, ఆ పార్టీ నాయకులు ఏమనుకున్నారో ఏమో తూతూ మంత్రపు నిరసనలతో సరిపెట్టారు. తప్పు చేసినట్లు చంద్రబాబుకే తెలిసిపోయింది.. దానికి మేమెందుకు రోడ్డెక్కాలి అనుకున్నట్లుగా క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు కూడా అసలు స్పందించనే లేదు. వెరసి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న చంద్రబాబుకు జిల్లాలో సంఘీభావం కరువైంది. ఉనికి చాటుకునేందుకు మాత్రమే టీడీపీ నేతలు అక్కడక్కడా నిరసనలు తెలిపారు. కానీ ప్రజల నుంచి స్పందన కనిపించలేదు. చివరకు టీడీపీ కార్యకర్తల నుంచి కూడా మద్దతు లభించలేదు. పలు ప్రాంతాల్లో నేతలపై ప్రజల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. 'తప్పు చేసిన వారిని అరెస్టు చేయక.. ఇంకేం చేస్తారు.. అయినా అక్కడెక్కడో అరెస్ట్ చేస్తే ఇక్కడ ధర్నా చేసి, సామాన్యులను ఇబ్బంది పెట్టడమే మీ రాజకీయమా' అంటూ ఎదురుదాడికి దిగడంతో టీడీపీ నేతలు కంగు తిన్నారు.

పోలీసుల అప్రమత్తం..

చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ప్రధాన ప్రాంతాల్లో గట్టి బందోబస్తు చేపట్టారు. బస్టాండు, రైల్వే స్టేషన్లలో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. టీడీపీ ముఖ్య నేతలను ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్లకు తరలించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకరచౌదరితో పాటు పరిటాల శ్రీరామ్, బుల్లే శివబాలను త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రెస్ క్లబ్ ముందు రోడ్డుపై బైఠాయించిన కొంత మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

'పల్లె' అభాసుపాలు..

టీడీపీ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ అంటూ షెల్ కంపెనీలకు ప్రభుత్వ సొమ్మును షెల్ కంపెనీలకు తరలించి శనివారం చంద్రబాబు అరెస్టయితే, నిరసన అంటూ రచ్చ చేసి కార్యకర్తలను తనకు అనుకూలంగా మలచుకుందామనుకున్న పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి అభాసుపాలయ్యారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ.. అనంతపురం నుంచి తన సొంత నియోజకవర్గానికి వెళ్లి అక్కడ నిరసనకు దిగుదామని తలచిన ఆయనకు అక్కడ మాత్రం భిన్నమైన స్పందన లభించింది. ఆ పార్టీ కార్యకర్తలు కూడా ఆయనకు సహకరించలేదు. దీంతో కొంత మంది తన అనుయాయులతో హడావుడి చేశారు.

యథావిధిగా బస్సుల రాకపోకలు..

టీడీపీ నేతలు ఆందోళనలు చేపడతారనే ముందస్తు సమాచారంతో బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు ఉదయం కాసేపు డిపోలకు పరిమితం చేశారు. కానీ జిల్లాలో వారి పెద్దగా ప్రభావం లేదని తెలుసుకుని, ప్రయాణికుల సౌలభ్యం దృష్ట్యా బస్సులను యథావిధిగా తిప్పారు. జిల్లా వ్యాప్తంగా రోజూ 405 సర్వీసులను ఆర్టీసీ సంస్థ నడుపుతోంది. అనంతపురం డిపో 82, గుత్తి 23, గుంతకల్లు 46, కళ్యాణదుర్గం 62, రాయదుర్గం 48, తాడిపత్రి 92, ఉరవకొండ డిపోలో 52 సర్వీసులున్నాయి. మధ్యాహ్నానికి 51 శాతం సర్వీసులు నడిచాయి. సాయంత్రం వంద శాతం బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.వారాంతం కావడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సౌలభ్యం దృష్ట్యా ఆర్టీసీ సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ప్రస్తుత పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకొని, కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బస్సు సర్వీసులను నడిపినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు.

అరెస్టులో రాజకీయం లేదు



ఉరవకొండ: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఆధారాలతో సహా చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని, ఇందులో రాజకీయ ప్రమేయం ఏమీ లేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన 'సాక్షి'తో ఫోన్‌లో మాట్లాడారు. చంద్రబాబు చేసిన పాపాలకు తగిన శిక్ష పడిందని, దీన్ని రాష్ట్ర ప్రజలందరు హర్షిస్తున్నారని అన్నారు. ఏ కారణం లేకుండా ఒక ప్రైవేట్ కంపెనీ ప్రభుత్వం తరఫున రూ.3వేల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తుందనే లాజిక్ కుడా తెలియకుండా చంద్రబాబు స్కామ్ చేశారన్నారు. ప్రభుత్వం 10 శాతం వాటా కింద ఇచ్చిన రూ.371 కోట్లను చంద్రబాబు మింగేశారన్నారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారని, ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసని పేర్కొన్నారు.

చట్ట ప్రకారమే..

గుంతకల్లు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు చట్ట ప్రకారమే జరిగిందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అయితే అక్రమ అరెస్టు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా అల్లర్లు, అలజడులు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందటానికి టీడీపీ కుట్రలు చేయడం దారుణమని ఆరోపించారు. చంద్రబాబు తప్పు చేయనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పేవారని.. ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేసరికి భయం పట్టుకుందా అని ప్రశ్నించారు.

ప్రజల సొమ్ము కాజేసినందుకే ..



కళ్యాణదుర్గం: ప్రజల సొమ్ము కాజేసినందుకే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని ఎమ్మెల్సీ బోయ మంగమ్మ అన్నారు. కళ్యాణదుర్గం మండలం శీబావి గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట రూ.371 కోట్ల నిధులను తన సొంత కంపెనీల్లోకి దారి మళ్లిన విషయం వాస్తమని తేలాకే ఏ1 నిందితుడైన చంద్రబాబును సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారన్నారు.

అవినీతికి సంకెళ్లు



ఉరవకొండ: నిస్సిగ్గుగా ప్రజాధనం కాజేసిన ఏ–1 నిందితుడు చంద్రబాబును అరెస్టు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. ఈ రోజు సంకెళ్లు పడ్డది చంద్రబాబుకు కాదని ఆయన చేసిన అవినీతికి అని అభివర్ణించారు. పీకల్లోతు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబుకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో స్పష్టమైన ఆధారాలతోనే సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చట్టాలంటే భయం లేకుండా బహిరంగంగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చంద్రబాబుపై మండిపడ్డారు.

ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా అధికారులు

- చెడ్డపేరు తెచ్చేలా వ్యవహారం
- అదనపు పనులు చెబుతూ కావాలనే వేధిస్తున్నారు
- ప్రభుత్వం వద్దని చెప్పినా వినకపోవడం బాధాకారం
- రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 'బొప్పరాజు'


మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

అనంతపురం అర్బన్: ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా అధికారులు రెవెన్యూ ఉద్యోగులను పనిఒత్తిడికి గురిచేస్తున్నారని రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన అనంతపురంలోని ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అధికారులు అనుసరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం అక్టోబరు 1న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, విశిష్ట అతిథులుగా ఎన్‌టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లను ఆహ్వానించామన్నారు. సమావేశానికి 26 జిల్లాల నుంచి వీఆర్‌ఏ మొదలు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారుల వరకు హాజరవుతారన్నారు. సమస్యలను కౌన్సిల్ సమావేశం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఉద్యోగులను పని ఒత్తిడికి గురి చేయవద్దని, సాయంత్రం 6 గంటల తరువాత, సెలవు రోజుల్లో సమావేశాలు నిర్వహించరాదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలుమార్లు అధికారులకు సూచించారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఉత్తర్వులు కూడా ఇచ్చారన్నారు. వీటిని కొన్ని జిల్లాల్లో అధికారులు అమలు చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, దివాకర్‌రావు, కోశాధికారి మారుతీప్రసాద్‌రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు మధునాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో 'డీసీసీబీ'

- ఛైర్‌పర్సన్ లిఖిత

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అభివృద్ధి పథాన నడుస్తోందని బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా వెలువరించిన ఉత్తర్వుల్లో డీసీసీబీని బలహీన బ్యాంకు కేటగిరీ నుంచి తొలగించిందన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లావాదేవీలు, ఖాతాలు పరిశీలించిన నాబార్డు... ఆర్‌బీఐకు నివేదించిందన్నారు. అన్ని అంశాలు పరిగణలోకి తీసుకున్న ఆర్‌బీఐ.. బలహీన బ్యాంకు కేటగిరీ నుంచి డీసీసీబీని తొలగించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం, పాలకవర్గం, అధికారులు అందిస్తున్న సహకారంతో డీసీసీబీ ద్వారా రైతులు, ఇతరత్రా అన్ని వర్గాలకు మెరుగైన సేవలు అందిస్తూ పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రూ.1,700 కోట్ల టర్నోవర్‌ను అధిగమించి ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రూ.2 వేల కోట్ల టర్నోవర్ దిశగా ముందడుగు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

- డీపీఓ ప్రభాకర్ రావు

అనంతపురం రూరల్: పంచాయతీ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ప్రభాకర్ రావు పేర్కొన్నారు. స్థానిక పంగల్ రోడ్డులోని టీటీడీసీలో నిర్వహిస్తున్న రెండో బ్యాచ్ పంచాయతీ కార్యదర్శుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి శనివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో కొత్త లేఅవుట్ల ఏర్పాటు విషయంలో పక్కాగా వ్యవహరించాలన్నారు. 'జగనన్న భూ హక్కు, భూ రక్ష' పథకంలో భాగంగా గ్రామ కంఠంలో ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అంశాలు, పంచాయతీలలో చేపట్టే అభివృద్ధి పనులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి నారాయణ స్వామి మృతదేహం



- నేడు జవాను అంత్యక్రియలు


నారాయణ స్వామి మృతదేహం ఉన్న వాహనం

గార్లదిన్నె: బీఎస్ఎఫ్ జవాను నారాయణ స్వామి మృతదేహాన్ని శనివారం ప్రత్యేక వాహనంలో ఆయన స్వగ్రామమైన మండల పరిధిలోని పెనకచెర్ల డ్యాం గ్రామానికి తీసుకొచ్చారు. పెనకచెర్ల డ్యాంకు చెందిన మల్లికార్జున కుమారుడు నారాయణస్వామి 2012లో బీఎస్ఎఫ్‌లో ఉద్యోగం పొందారు. ఆయనకు వజ్రకరూరు మండలం పందికుంటకు చెందిన శ్రీవాణితో వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఉద్యోగ రీత్యా పశ్చిమ బెంగాల్‌లో విధులు నిర్వహిస్తున్న నారాయణ స్వామి రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో మృతదేహాన్ని శనివారం అధికారులు ప్రత్యేక వాహనంలో పెనకచర్ల డ్యాంకు తీసుకొచ్చారు. ఆయన మృతదేహం వద్ద కుటుంబీకులు గుండెలవిసేలా రోదించారు. గ్రామస్తులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

'ఫల' ప్రదాతా.. పాహిమాం




ఫలాల అలంకరణలో నేమకల్లు ఆంజనేయస్వామి, స్వామిని దర్శించుకుంటున్న భక్తులు, కిటకిటలాడుతున్న ఆలయ పరిసరాలు

- భక్తులతో పోటెత్తిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయం

బొమ్మనహాళ్: మండలంలోని ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. శ్రావణమాస నాల్గో శనివారం కావడంతో స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పవనపుత్రుడికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 రకాల ఫలాలతో సుందరంగా అలంకరించారు. ఆంజనేయుడిని దర్శించుకుని భక్తులు పులకించారు. ప్రధాన అర్చకులు వైద్యం అనిల్‌కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం,కుంకుమార్చన చేశారు. ప్రత్యేక పూజలు, మహామంగళహారతి, ప్రసాద వినియోగాలు చేపట్టారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు స్వామిని దర్శించుకుని బియ్యం, బేడలు, టెంకాయలు, పుష్పమాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రేడ్ ఇండియా మైనింగ్–నేమకల్లు ప్రతినిధులు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈఓ నరసింహారెడ్డి, సర్పంచ్ పరమేశ్వర ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ శివ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఆలయంలో హనుమాన్ భజనమండలి, భక్తమండలి సభ్యులు భజనలు నిర్వహించారు.

నేడు బ్రహ్మ రథోత్సవం..

నేమకల్లు ఆంజనేయస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు శ్రీవారి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 4.15కు బ్రహ్మ రథోత్సవం, 7 గంటలకు లంకా దహన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.



ప్రత్యేక పుష్పాలంకరణలో నెట్టికంటి ఆంజనేయస్వామి, స్వామివారి ప్రాకారోత్సవంలో భక్తుల కోలాహలం

కసాపురం.. కోలాహలం

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లు కిక్కిరిశాయి. ఆంజనేయస్వామి నామస్మరణతో పురవీధులు మార్మోగాయి. వేకువజామునే స్వామికి అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. స్వర్ణ కవచాలతో పాటు బెంగుళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. బెల్దోణ సత్రంలో అన్నదానం చేశారు. సాయంత్రం సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్లను గరుడ వాహనంపై కొలువుదీర్చి ఆలయ ఈఓ దొడ్డ వెంకటేశ్వరరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రాకారోత్సవం నిర్వహించారు.

క్లుప్తంగా

రాప్తాడులో పటిష్ట బందోబస్తు



రాప్తాడు బస్టాండ్‌లో బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ నరేంద్రరెడ్డి, పోలీసులు

రాప్తాడు: టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడంతో రాప్తాడు మండలంలో ఇటుకలపల్లి సీఐ నరేంద్రరెడ్డి, రాప్తాడు ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీల్లో ఎక్కడా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీసులు మోహరించారు. మండలంలో అక్కడక్కడ టీడీపీ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. ఇటుకులపల్లి సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అల్లర్లు చేస్తే వారిని అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు.

బీజేపీ వైఎస్సార్ జిల్లా ఇన్‌చార్జ్‌గా వెంకటేశ్వరరెడ్డి

అనంతపురం టవర్‌క్లాక్: బీజేపీ వైఎస్సార్ జిల్లా ఇన్‌చార్జ్‌గా దుద్దకుంట వెంకటేశ్వరరెడ్డి నియమించారని ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీని కడప జిల్లాలో బలోపేతం చేస్తానని ఆయన అన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ జనార్దన్

ఆత్మకూరు: వాహనాలు నడిపే వారు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ జనార్దన్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు సమీపంలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి లైసెన్స్ ఉందా? లేదా? అన్న విషయం తెలుసుకొని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్మెట్ లేకపోతే ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

నేడు అశ్లేషాబలి, హరిద్రాభిషేకం

ఆత్మకూరు: మండలంలోని పంపనూరులోని సర్పరూసూక్త సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా అశ్లేషాబలి కార్యక్రమంతో పాటు స్వామి వారి మూలవిరాట్‌కు హరిద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ అక్కిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. స్వామి ఆలయంలో రాహుకేతు హోమాలు, పంచామృతాభిషేకాలు, విశేష పూజలు ఉంటాయన్నారు.

తీరిన తాగునీటి సమస్య



ఆత్మకూరులో బోరు వేయిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని ఓసీ కాలనీ, వడ్డే కాలనీల్లో గత కొన్నేళ్లుగా ఉన్న తాగునీటి సమస్య తీరింది. శనివారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సిద్దరాంపురం రోడ్డు వద్ద బోర్లు వేయించారు. రెండు బోర్లు వేయించగా, ఒక దానిలో సమృద్ధిగా నీరు పడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చే శారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలపోతన్న, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, వార్డు మెంబర్ సరస్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంజినప్ప, వన్నూరప్ప, విశ్వనాథరెడ్డి, సచివాలయ కన్వీనర్లు శ్రీరామ్, మురళి పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీనివాస కల్యాణం



అలంకరణలో వేంకటేశ్వరస్వామి

అనంతపురం కల్చరల్: నిజ శ్రావణంలో వచ్చిన చివరి శనివారాన్ని పురస్కరించుకొని పలుచోట్ల శ్రీనివాస కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. స్థానిక శారదా శంకర మఠంలో సత్యప్రసాద్ నేతృత్వంలో వేదమంత్రాల నడుమ కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవారికి మంగళ హారుతులు ఇచ్చి, పూజలు చేశారు. తపోవనంలోని శివశక్తి షిర్డీసాయిబాబా మందిరంలో సాయిట్రస్టు ఆధ్వర్యంలో శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని మణూరు నాగరాజ శర్మ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు.

నలుదిశలా నగరాభివృద్ధి

- టీడీపీ హయాంలో వర్గపోరు
- వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చాక అభివృద్ధికి పెద్దపీట
- రూ.800 కోట్ల నగరాభివృద్ధి



టవర్‌క్లాక్ వద్ద కొత్తగా నిర్మించిన బ్రిడ్జి



కలెక్టరేట్ నుంచి ఎస్కే యూనివర్సిటీకి వెళ్లే ప్రధాన రోడ్డు

అనంతపురం క్రైం: టీడీపీ ప్రభుత్వ హయాంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి అటకెక్కింది. నగరంలో వీధులు, రహదారులు నరకకూపంలా ఉండేవి. గుంతలు, ఇరుకు రహదారులు ఉండేవి. ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు అవస్థలు పడేవారు. అప్పటి ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్ వర్గపోరుతో అభివృద్ధిని విస్మరించారు. అవినీతికి పెద్దపీట వేశారు. దొంగ బిల్లులు చేయలేదని నగరపాలక సంస్థ అధికారులపైనే దాడులకు తెగబడ్డారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత నగర రూపురేఖలు మారాయి. నగరం నలుదిక్కులా అభివృద్ధి పరుగులు పెడుతోంది.

జిల్లాకే తలమానికం ఆర్‌ఓబీ..

అనంతపురం టవర్‌క్లాక్ పీటీసీ రైల్వే ఓవర్ బ్రిడ్జిని 1965లో నిర్మించారు. ఐదు దశాబ్దాల తర్వాత బ్రిడ్జి నాణ్యత తగ్గడం, వాహనాలకు అనుగుణంగా రోడ్డు లేకుండా పోయింది. దీంతో నియోజకవర్గం ప్రజలతో పాటు జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడేవారు. నేషనల్ హైవే పరిధిలో ఉన్న ఆర్‌ఓబీని 2015లో టీడీపీ ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్అండ్‌బీ పరిధిలోకి తీసుకొచ్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విషయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్న బ్రిడ్జిని నేషనల్ హైవేకి తీసుకొచ్చారు. 2021 మే 3న బళ్లారి బైపాస్ వద్ద జాతీయ రహదారి 44ని కలుపుతూ నగర శివారులోని పంగల్ రోడ్డు వద్దనున్న చెన్నై హైవేకి అనుసంధానిస్తూ కేంద్రం రూ.311.93 కోట్లతో అర్బన్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది. 720 మీటర్ల పొడవునా, రెండు వైపులా ఫోర్ వే బ్రిడ్జిని ఈ ఏడాది మే 29న ఎమ్మెల్యే ప్రారంభించారు.

- తడకలేరు నుంచి పాతూరు బ్రహ్మంగారి ఆలయం వరకు (గుత్తిరోడ్డు) రూ.6 కోట్లతో విశాలవంతమైన రోడ్డును ఏర్పాటు చేశారు.
- గత టీడీపీ ప్రభుత్వం గుత్తి రోడ్డు నుంచి చెరువుకట్టకు వెళ్లే మార్గాన్ని ఎన్‌టీఆర్ పేరు మాత్రం నామకరణం చేసి ఐదేళ్ల ఏళ్ల పాటు కాలం వెల్లదీసింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఎన్‌టీఆర్ మార్గ్ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.6 కోట్లతో రోడ్డు, విస్తరణ, బటర్‌ఫ్లై లైట్లను ఏర్పాటు చేశారు. శ్రీకంఠం సర్కిల్ నుంచి గుత్తి రోడ్డు వరకు రూ.కోటికిపైగా నిధులతో రోడ్డును ఏర్పాటు చేశారు. దీంతో పాటు రాజీవ్ కాలనీ, రుద్రంపేట..ఇలా నగరం నలుదిక్కులా విశాలవంతమైన రోడ్లను ఏర్పాటు చేశారు.
- నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు, కాలువల ఏర్పాటుకు సీఎం ప్రత్యేక నిధులు రూ.25 కోట్లు మంజూరయ్యాయి. వాటి పనులు వేగవంతంగా సాగుతున్నాయి.
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింది 74 సచివాలయాలకు రూ.14.80 కోట్లతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అనంతపురం నగరపాలక సంస్థ సమాచారం

డివిజన్లు	50
సచివాలయాలు	74
నగర జనాభా	2,63,898
హౌస్ హోల్డ్స్	66,000

పాలకవర్గం ఏర్పడిన మూడేళ్లలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు

- ఆర్‌ఓబీ ఫోర్ వే రూ.311.93 కోట్లు
- రూ.300 కోట్లతో ఎంసీహెచ్ బ్లాక్, సర్జికల్ బ్లాక్ ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి
- నగరపాలక సంస్థ పరిధిలో రూ.124.73 కోట్లతో అభివృద్ధి పనులు
- నగరంలో దాదాపుగా 185 రోడ్లు, 185 కాలువలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యాయి. మరో ఐదారు నెలల్లో మిగితా పనులన్నీ పూర్తి కానున్నాయి.

వివిధ పనులకు సంబంధించిన వివరాలిలా...

- గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు 14.58 కోట్లు (రోడ్లు 151, కాలువలు 150, ఒక పైప్‌లైన్, కమ్యూనిటీ హాళ్లు)
- 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13.58 కోట్లు (నీటి సరఫరా పనులు 13, ఏడు వాహనాల కొనుగోలు, సీసీ రోడ్లు 16, కాలువలు 29, 15 ప్రాంతాల్లో గ్రీనరీ ఏర్పాటు, 60 లీటర్ల చెత్త బిన్స్ కొనుగోలు)
- ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు (సీఎండీఎఫ్) రూ.1.5 కోట్లు (రోడ్లు 5, కాలువలు 6, కమ్యూనిటీ హాళ్లు 2)
- ఎస్ క్యాప్ మొత్తం నిధులు మంజూరు రూ.13 కోట్లు (రోడ్లు 2, గ్రీనరీ 4, డిజిటల్ స్కీన్, మల్టీలెవల్ పార్కింగ్, వాహనాలు కొనుగోలు, రెండు పుట్‌పాత్‌లు, మిషనరీ సీఅండ్‌డీ ప్లాంట్)
- అందులో ప్రస్తుతం 8 కోట్లు నిధులు విడుదల, ప్రతిపాదనాల్లో మరో రూ.5 కోట్లు
- సీఎం స్పెషల్ గ్రాంట్స్ రూ.25 కోట్లు (19 ప్యాకేజీల కింద రోడ్లు, కాలువలు)
- నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.28.60 కోట్లు
- నాడు –నేడు మొదటి దశ నిధులు రూ.4.96 కోట్లు
- రెండో దశ రూ.10.51కోట్లు

దివ్యాంగ క్రికెటర్లకు అభినందన

అనంతపురం: డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీసీఐ సపోర్టింగ్ బాడీ) , సనాతన సేవా సంస్థాన్, ఉదయ్‌పూర్ సంయుక్తంగా సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 8 వరకు టీ–20, మూడో జాతీయ స్థాయి దివ్యాంగుల క్రికెట్ టీర్నోమెంట్‌ను ఉదయ్‌పూర్‌లో నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు దక్షిణ భారతదేశ చీఫ్ కోఆర్డినేటర్ ఎస్.మధుసూదన్ నాయక్ (ఆర్డీటీ కోచ్) తెలిపారు. టోర్నీలో 24 రాష్ట్రాల నుంచి టీమ్‌లు పాల్గొననున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దివ్యాంగుల క్రికెట్ జట్టును ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జట్టులో అనంతపురం జిల్లా నుంచి వెన్నపూస రోసిరెడ్డి, సయ్యద్ నూరుల్లా హుదా ఎంపికయ్యారు. వీరిని ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ సీఈఓ వెంకట శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు ఆచారి ఆర్డీటీ క్రీడా మైదానంలో శనివారం అభినందించారు. భవిష్యత్తులో ఏసీఏ జనరల్ క్రికెట్‌తో పాటు, అంధుల క్రికెట్, వీల్ చైర్ క్రికెట్, దివ్యాంగుల క్రికెట్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

చంద్రబాబుది అవినీతి సామ్రాజ్యం

- డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి

రాప్తాడురూరల్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవినీతికి ముద్దుబిడ్డ అని, ఆయన అవినీతి సామ్రాజ్యం నిర్మించుకున్నారని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంపై కోగటం స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌లో ఏ రకమైన రాజకీయ కక్ష, కుట్రలు లేవని, ఉన్నదంతా అతను పాల్పడిన అవినీతే కారణమన్నారు. రూ. 371 కోట్ల అవినీతికి నిర్దిష్టమైన ఆధారాలు ఉన్న కారణంగా అరెస్ట్ చేశారన్నారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించడం తెలియదన్నారు. విచారణ సంస్థలకు సహకరించకుండా వారినే దబాయిస్తున్నారన్నారు. తెలుగుదేశం శ్రేణులను రెచ్చగొట్టి శాంతిభద్రతల సమస్య సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు.

చట్టం ముందు అందరూ సమానమే

అనంతపురం టవర్ క్లాక్: చట్టం ముందు అందరూ సమానమేనని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విషయంలో రుజువైందని బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కేవీ రమణ అన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవం చంద్రబాబును 420గా మార్చిందన్నారు. చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అక్రమాలకు పాల్పడడం అంటే నైపుణ్యాన్ని దోచుకోవడమేనన్నారు. దొంగతనం, మోసం చేసిన వారు ఎంతటి వారైనా, ఎంతోకాలం తప్పించుకోలేరన్నది రుజువైందన్నారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్తించాలన్నారు. తనపరిపాలనలో విచ్చలవిడిగా అవినీతిని పారించిన చరిత్ర చంద్రబాబుదని, ఆయనలాంటి వాళ్లు రాజకీయాల నుంచి వైదొలగకపోతే ప్రజలే బాధపడాల్సి వస్తుందన్నారు. అధికారాన్ని అడ్డంగా పెట్టుకొని, స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటే.. ఆ అధికారమే అంధకారంలో పడేస్తుందన్న దానికి నిదర్శనం చంద్రబాబేనన్నారు.

యువతి అదృశ్యం

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: స్థానిక త్రీటౌన్ పరిధిలోని హనుమాన్ కాలనీకి చెందిన సౌమ్య అనే యువతి అదృశ్యమైంది. ఈనెల 6న ఇంటి నుంచి వెళ్లిన ఆమె ఇప్పటికీ ఇంటికి చేరుకోలేదు. బాధిత కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం వెతికారు. ఎక్కడా కనిపించకపోవడంతో శనివారం రాత్రి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి జేఎన్‌టీయూలో ఫార్మడీ ద్వితీయ సంవత్సరం చదువుతోందని సీఐ ధరణీకిశోర్ తెలిపారు.

దుర్గాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

శింగనమల: స్థానిక చెరువు కట్ట వద్ద నున్న దుర్గాంజనేయ లయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం అర్చనలు చేపట్టారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చంద్రబాబు చట్టానికి అతీతుడేమీ కాదు



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ వసీం

రాప్తాడురూరల్: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పు చేశారు కాబట్టే సీఐడీ పోలీసులు అరెస్టు చేశారని అనంతపురం నగర మేయర్ వసీం అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అరెస్ట్ చేయకూడదు అనడానికి చంద్రబాబు చట్టానికి అతీతుడా? అని ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నాయి కాబట్టే అరెస్టు చేశారన్నారు. తాను నిప్పు అంటూ చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ మాట్లాడారన్నారు. తప్పు చేసి కూడా ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుపై పలు కేసులు ఉన్నాయని, రకరకాల కారణాలతో ఇప్పటిదాకా ఆయన స్టే తెచ్చుకుంటూ వచ్చారన్నారు. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదన్నారు. చంద్రబాబు పరిపాలన, జీవితం కూడా కుట్రలు, కుతంత్రాలతోనే సాగిందన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్, కార్పొరేటర్లు ఇషాక్, అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు ఖాజా, కిశోర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థి చదువుకు ‘అమ్మ’ చేయూత



నగదు అందిస్తున్న తరిమెల రమణారెడ్డి

అనంతపురం కల్చరల్: పేద విద్యార్థి ఉన్నత చదువుకు అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి చేయూతనందించారు. కళ్యాణదుర్గానికి చెందిన లక్ష్మీనారాయణ, కొల్లమ్మ దంపతులు అనంతపురం వలస వచ్చి స్థిరపడ్డారు. హమాలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరి కొడుకు నరేష్‌కుమార్ ఉన్నత చదువుకు ఆర్థికస్థోమత అడ్డంకిగా మారింది. దీంతో ప్రతిభ ఉన్నా ఎంబీఏ చదువుతూ రెండో సెమిష్టర్ వచ్చేనాటికి కనీసం ఫీజు కట్టడానికి వీలులేక అర్ధంతరంగా ఆపేయాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న అమ్మ సంస్థ తరిమెల రమణారెడ్డి స్పందించారు. శనివారం పేద కుటుంబాన్ని కలిసి ఉన్నత చదువు కోసం రూ.50 వేలు నగదు, మరో రూ.33వేలు విలువజేసే ల్యాప్‌టాప్‌ను నరేష్‌కు అందించాడు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదన్న ఉద్దేశంతో ఫీజులు చెల్లించామని, భవిష్యత్తులో కూడా అండగా నిలుస్తామన్నారు. చదువు ఆగిపోకుండా ఆదుకున్న రమణారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

చెస్ పార్క్ ప్రారంభం అభినందనీయం



చెస్ పార్క్‌ను ప్రారంభిస్తున్న కేవీవీ శర్మ

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలో మొట్టమొదటి చెస్ పార్క్‌ను గుంతకల్లులో ప్రారంభించడం అభినందనీయమని ఆంధ్రా చెస్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉదయ్‌కుమార్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక దోనిముక్కల రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన చెస్ పార్క్‌ను కేవీవీ శర్మ ప్రరంభించారు. చదరంగం ఆడటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి, మేధో వికాసం పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున , అనంతపురం కార్యదర్శి ఉదయ్‌కుమార్, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ నాగార్జున కర్ణాటకమ్, శ్రీనివాసులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ



శివబాలయోగి ఆశ్రమంలో వేంకటేశ్వరస్వామి



మొదటిరోడ్డు శివాలయంలో శ్రీగంధం అలంకరణలో సీతారాములు

అనంతపురం కల్చరల్: శ్రావణ మాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. నగర శివారులోని శివబాలయోగి ఆశ్రమం భక్తులతో కిటకిటలాడింది. శ్రీవారి లడ్డూ పడిపూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆశ్రమ అధ్యక్షుడు అరవింద్, రత్నగిరి దేవరాజ్ ఆధ్వర్యంలో సామూహిక గోమహాలక్ష్మి పూజలు, పాద పూజలు, వడిబియ్యం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన నిలువెత్తు వేంకటేశ్వరస్వామికి స్వయంగా భక్తులే పాలాభిషేకాలు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అనంతరం లడ్డూ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆర్ఎఫ్‌రోడ్డు, హౌసింగ్ బోర్డు, రామనగర్ తదితర చోట్ల సామూహిక ఏడు శనివారాల వ్రతాలు ఘనంగా జరిగాయి.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న టెక్ వర్క్ కంపెనీ సీనియర్ అకౌంట్ ఆఫీసర్ ఎస్‌వీ సూర్యతేజ

రాప్తాడు: నైపుణ్యం ఉంటేనే ఏ రంగంలోనైనా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టెక్ వర్క్ కంపెనీ సీనియర్ అకౌంట్ ఆఫీసర్ సూర్యతేజ పేర్కొన్నారు. శనివారం హంపాపురం సమీపంలోని శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్‌వీఐటీ) ఇంజినీరింగ్ కళాశాలలో ఆయన ప్లేస్‌మెంట్ అవకాశాలు, ఎలా సన్నద్ధం కావాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న అంశాలపైనా అవగాహన పెంచుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి, సీఈఓ ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్ టి. సూర్యశేఖర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాఘవరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ రజతోత్సవాలు



హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయ రజతోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో హోమాలు చేపట్టారు. అనంతరం విష్ణు సహస్రపారాయణం చేసి ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం మూడో కాల యాగపూజతో తిరిగి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఉయ్యాలవాడ రామకృష్ణారెడ్డి మిత్ర బృందం భగవద్గీత పారాయణం, నాడిసంధానం నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మహా కుంబాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి మహా కుంభాభిషేక వేడుకలకు సిద్ధం చేశారు. వేడుకలకు సుమారు 50వేల మంది భక్తులు హాజరవుతారని నిర్వాహకులు అంచానా వేస్తున్నారు. వీరికి అన్నదానం చేసేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

గుంతకల్లు రూరల్: ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని సూర్యానంద స్వామీజీ పేర్కొన్నారు. శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలోని రామదూత నిలయంలో విశ్వహిందూపరిషత్, భజరంగదళ్ రాష్ట్ర సమావేశాలు నిర్వహించారు. సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సూర్యానంద స్వామీజీ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు, రాష్ట్ర భజరంగదళ్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర సేవా ప్రముఖ్ రామూర్తి, భజరంగ దళ్ రాష్ట్ర సప్తహిక్ కన్వీనర్ కసాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన

బుక్కరాయసముద్రం: జంతలూరు వద్ద ఉన్న ఏపీఎస్పీ 14 బెటాలియన్‌లో శనివారం దుర్గామల్లేశ్వరస్వామి, పార్వతి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రాంగణంలో దేవతా యంత్రస్థాపన, ప్రాణ ప్రతిష్ట, కుష్మాండ బలి, మంగళ హారతి, కలశ స్థాపన, సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కమాండెంట్ ప్రకాష్, ఏపీఎస్పీ 14వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ రమణమూర్తి, దామోదర్‌రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రాము, లోకేశ్వర నాయుడు, రామారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో పదిమంది అరెస్ట్

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: నగరంలోని నవోదయ కాలనీలో ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనలో నిందితులను అనంతపురం వన్‌టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈకేసులో పది మందిని అరెస్ట్ చేసిన పోలీసులు..మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

ఐటీఐ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోండి

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం నిర్వహించనున్న నాలుగో విడత కౌన్సెలింగ్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ టి.నరేంద్రనాథ్ తెలిపారు. టెన్త్ పాసైన విద్యార్థులు ఈ నెల 19లోపు ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ కళాశాలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొచ్చి వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

పాముకాటుతో మహిళకు అస్వస్థత

గార్లదిన్నె: పాముకాటుతో ఓ మహిళ అస్వస్థతకు గురైన సంఘటన శనివారం ఎగువపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చిట్టెమ్మ అనే మహిళ ఇంటి సమీపంలో ఉన్న వ్యవసాయదొడ్డిలో పశుగ్రాసం తీసుకురావడానికి వెళ్లింది. అక్కడ మహిళ కాలికి పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సాక్షి ఫ్యామిలీ
అనంతపురం
ఆదివారం ॥ 10-9-2023

వైరల్





గ్రీన్ సిగ్నల్

పట్టణాల్లోని చిన్న అపార్ట్‌మెంట్‌వాసుల నోటి నుంచి తరచుగా వినిపించే మాట 'మొక్కలు అంటే మాకు చాలా ఇష్టం. కాని స్థలం ఎక్కడిది?'

'స్థలం పెద్దగా అక్కర్లేదు. పెంచాలనే సంకల్పం ఉంటే చాలు' అంటుంది బిహార్‌కు చెందిన కమల్‌సింగ్.

ఉద్యోగ నిమిత్తం బెంగళూరులో ఉంటున్న కమల్‌సింగ్ తన చిన్న అపార్ట్‌మెంట్ బాల్కనీలో రకరకాల మొక్కలు పెంచుతుంది.

'వంటగది వ్యర్థాలతో కంపోస్ట్‌ను ఎలా తయారు చేయాలి?' అనే విషయం నుంచి ఏ మొక్కలను ఎలా పెంచాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వరకు... ఎన్నో విషయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తోంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీ 'అర్బన్ హోమ్ వైబ్స్'కు ఎంతోమంది ఫాలోవర్స్ ఉన్నారు.

'స్టార్ట్ వేర్ యూ ఆర్ విత్ వాటెవర్ యూ హ్యావ్' అంటున్న కమల్‌సింగ్ స్ఫూర్తితో ఎంతో మంది పట్టణ వాసులు తమ బాల్కనీలో మొక్కల పెంపకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి 'మేము సైతం' అంటున్నారు.



మలాలాతో మహ్నూర్

బహుముఖ ప్రజ్ఞాశాలి

పదహారు సంవత్సరాల బ్రిటీష్-పాకిస్థానీ మహ్నూర్ ఛీమ లండన్‌లోని జనరల్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జీసీఎస్‌ఈ) లెవెల్‌లో 34 సబ్జెక్‌లలో టాప్ గ్రేడ్ సాధించి రికార్డ్ సృష్టించింది. గణిత శాస్త్రం, ఖగోళశాస్త్రంలాంటి శాస్త్రాలు, ఫ్రెంచ్, లాటిన్... మొదలైన భాషలలో అద్భుతమైన ప్రతిభ చూపుతుంది మహ్నూర్. ఆమె ఎంచుకున్న 34 సబ్జెక్ట్‌లలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, లిటరేచర్, ఫిల్మ్ స్టూడియోస్, సైకాలజీ... మొదలైన సబ్జెక్ట్‌లు ఉన్నాయి.

'ఇది మహ్నూర్‌కు మాత్రమే పరిమితమైన విజయం కాదు. ఈతరంలో ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే విజయం' అని ట్వీట్ చేశారు పాక్ మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్.

'వైద్యురాలిగా పదిమందికి సేవ చేయాలి' అనేది తన జీవిత ఆశయంగా చెబుతుంది మహ్నూర్.

ఇదిగో సారూ... నా మేక టికెటు



గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జంతువులను కుటుంబసభ్యులుగా చూసుకుంటారు. పేర్లు పెట్టి ప్రేమగా పిలుచుకుంటారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఒక మహిళ మేకను పెంచుకుంటుంది. ఒకరోజు ఆమె వేరే ఊరికి పోవాల్సి వచ్చింది. మేకను ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టడం ఇష్టం లేక తనతో పాటు తీసుకెళ్లింది. విశేషం ఏమిటంటే మేకకు కూడా ట్రైన్ టికెట్ తీసుకుంది. ఐఏఎస్ అధికారి అవినాష్ శరణ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ వైరల్ అయింది.

'తన మేకకు కూడా టికెట్ తీసుకున్న విషయాన్ని టీటీయితో ఎంత గర్వంగా చెబుతుందో చూడండి' అని రాశారు అవినాష్.

ఇక వీడియో క్లిప్ విషయానికి వస్తే... టికెట్ చూపించమని ఆమెను టీటీయి అడుగుతాడు. 'ఇదిగో' అంటూ చూపిస్తుంది.

'నీ సంగతి సరే, మరి మేకకు టికెట్ తీసుకున్నావా?' అని సరదాగా అడుగుతాడు టీటీయి.

'అమ్మో...తీసుకోకుండా ఎలా ఉంటాను. ఇదిగో టిక్కెట్టు' అని చూపిస్తుంది.

'నేను తరచుగా రైల్లో ప్రయాణిస్తుంటాను. టికెట్ లేకుండా ట్రైన్‌లో ప్రయాణించి టీటీయికి దొరికి పోయేవారిని చాలామందిని చూస్తుంటాను. వారిని గుర్తు తెచ్చుకున్నప్పుడు ఈమె చాలా గొప్పగా అనిపిస్తుంది' అని ఒక యూజర్ స్పందించాడు.

కాలం కలిసి వస్తే డంప్‌యార్డ్ కూడా నందనవనం అవుతుంది!



కాలం కలిసే వస్తే... కంపు కొట్టే డంపు యార్డ్ కూడా కనుల విందు చేసే పార్క్ అవుతుంది. రాజస్థాన్‌లోని రాజ్‌గఢ్‌లో ఒక డంప్ యార్డ్ ఉండేది. దుర్వాసన వల్ల ఆ చుట్టుపక్కల నుంచి నడిచి వెళ్లాలంటే జనాలు జడుసుకునేవారు. అలాంటి చోటుకు ఇప్పుడు జనాలు వెదుక్కుంటు వస్తున్నారు. దీనికి కారణం ఈ డంప్‌యార్డ్‌ను మున్సిపాలిటీ సిబ్బంది అందమైన పార్క్‌గా తయారుచేయడమే.

వాటర్ ఫౌంటెన్‌లు, పచ్చటి గడ్డితో ఈ పార్క్ కనువిందు చేస్తోంది.

ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ సవిత దావియా ఈ క్లిప్‌ను ట్విట్టర్‌లో షేర్ చేశారు.

'ఎన్నో పట్టణాలలో ఎన్నో డంప్‌యార్డ్‌లు భయపెడుతున్నాయి. అవి కూడా ఇలాగే నందనవనంలా మారితే ఎంత బాగుంటుంది' అంటూ ఒక ఎక్స్ యూజర్ స్పందించాడు.

కథక్ నుంచి తీన్మార్ వరకు



బెల్జియన్ కంటెంట్ క్రియేటర్ ఈడీ పీపుల్ వివిధ ప్రాంతాలలో లోకల్స్‌తో కలిసి చేసే డ్యాన్స్ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా ఫేమ్ అయ్యాయి. ఏదైనా ప్రాంతానికి వెళ్లిన పీపుల్ స్థానికులను 'మీకు ఇష్టమైన డ్యాన్స్ ఏమిటి?' అని అడగడమే కాదు 'నాకు నేర్పించగలరా?' అని రిక్వెస్ట్ చేసి ఓపిగ్గా నేర్చుకుంటాడు.

అలా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలకు చెందిన డ్యాన్స్‌లను నేర్చుకుంటూ, స్థానికులతో పోటీ పడి డ్యాన్స్ చేస్తుంటాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.

తాజాగా మన దేశానికి సంబంధించి వివిధ ప్రాంతాలకు చెందిన డ్యాన్స్‌లు చేసి 'వారేవా' అనిపించుకున్నాడు.

'మీ డ్యాన్స్ చూస్తుంటే భారతీయ పౌరసత్వం ఇవ్వాలనిపిస్తుంది'

'మా దేశంలోని కొన్ని అద్భుతమై డ్యాన్స్‌లను మిస్ అయ్యారు. వాటిని కూడా చేస్తే బాగుంటుంది' అంటూ వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఈడీ పీపుల్ షేర్ చేసిన డ్యాన్స్ వీడియోలపై నెటిజనులు స్పందించారు.



అటు చూస్తే జవాన్ ఇటు చూస్తే ఆఫీస్...



అటు చూస్తే బాదం హల్వా ఇటు చూస్తే సేమ్యా ఇడ్లీ... అని శ్రీశ్రీ అన్నట్టుగా ఆ బెంగుళూరు ఐ.టి ఉద్యోగికి కూడా సంకటం వచ్చింది. ఒకవైపు జవాన్ రిలీజ్. మరోవైపు సాఫ్ట్‌వేర్ డ్యూటీ. చివరకు అతను రెండూ చేశాడు. వైరల్ అయ్యాడు.

బెంగళూరులోనే ఇటువంటివి జరుగుతుంటాయి. మొన్నా మధ్య ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ర్యాపిడో బైక్ వెనుక కూచుని ఆఫీస్‌కు వెళుతూ ట్రాఫిక్‌లో చిక్కుకుపోతే బైక్ మీదే ల్యాప్‌టాప్ తెరిచి లాగిన్ అయ్యి డ్యూటీ మొదలెట్టేశాడు. భారీ ట్రాఫిక్ వల్ల క్యాబుల్లో ఎక్కగానే ల్యాప్‌టాప్‌లు తెరిచే వాళ్లు అక్కడ ఎక్కువే. ఇప్పుడు ఒక ఉద్యోగి ఏకంగా సినిమా హాల్లోనే ల్యాప్‌టాప్ తెరిచాడు. ఏం చేస్తాడు మరి? షారూక్ ఖాన్ ఫ్యాన్. ఫస్ట్ డే ఫస్ట్ షో. సరిగ్గా ఆ టైమ్‌కే లాగిన్ అవ్వాలి. అందుకని థియేటర్‌లో ల్యాప్‌టాప్‌లో వేళ్లు టిక్కుటక్కుమంటుంటే కళ్లు సినిమాకు అంకితం అయ్యాయి. వెనుక కూచున్న ఒక వ్యక్తి ఇది ఫొటో తీసి ఇన్‌స్టాలో పెడితే లక్షల కొద్దీ వ్యూస్ వచ్చాయి. 'బెంగళూరులో ఇక పని చేయకుండా వదిలేసిన చోటు ఏదీ లేదు' అని కామెంట్లు చేస్తూ ఏడవ లేక నవ్వుతున్నారు.

హెల్త్



చాలారకాల వైరల్ జ్వరాల్లాగే డెంగీ కూడా తనంతట తానే తగ్గిపోయే (సెల్ఫ్ లిమిటింగ్) వ్యాధి. అయితే కొంత మందిలో మాత్రం ప్లేట్‌లెట్లు ప్రమాద స్థాయి కంటే కిందికి పడిపోతాయి. అది మినహా చాలావరకు డెంగీ నుంచి దాదాపుగా అందరూ కోలుకుంటారు. పైగా ఇది వైరల్ జ్వరం కావడంతో కేవలం లక్షణాలకు మాత్రమే చికిత్స చేస్తూ... ప్లేట్‌లెట్ కౌంట్‌ను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. ఇటీవల పెద్దసంఖ్యలో ఈ కేసులు వస్తున్న నేపథ్యంలో డెంగీపై అవగాహన కోసం ఈ కథనం.

డెంగీ నివారణ ఇలా...!



డెంగీలో రకాలు

డెంగీ రకాలను ఈ కింది విధంగా పేర్కొనవచ్చు. అవి... ఏ హెచ్చరికలూ లేకుండా వచ్చే డెంగీ (**డెంగీ విదవుట్ వార్నింగ్ సైన్స్**) ; కొన్ని హెచ్చరికలతో వచ్చే డెంగీ (**డెంగీ విత్ వార్నింగ్ సైన్స్**) ; తీవ్రమైన డెంగీ (**సివియర్ డెంగీ**)

లక్షణాలు

హెచ్చరికలు లేకుండా అకస్మాత్తుగా వచ్చే డెంగీ : డెంగీ ఎండెమిక్ ప్రాంతాల్లో... అంటే డెంగీ ఎక్కువగా వస్తున్న ప్రాంతంలో ఇది కనిపిస్తుంటుంది. వీళ్లలో జ్వరం, వికారం/వాంతులు, ఒళ్లు నొప్పులు, ఒంటి మీద ర్యాష్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

కొన్ని హెచ్చరికలతో కనిపించే డెంగీ : పైన చెప్పిన లక్షణాలతో పాటు పొట్ట నొప్పి, ఊపిరితిత్తుల చుట్టూ ఉండే ప్లూరా అనే పొరలో లేదా పొట్టలో నీరు చేరడం. కొందరిలో పొట్ట లోపలి పొరల్లో రక్తస్రావం అవుతుండటం, బాధితులు అస్థిమితంగా ఉండటం, రక్తపరీక్ష చేయించినప్పుడు ఎర్ర రక్త కణాలకూ, మొత్తం రక్తం పరిమాణానికి ఉన్న నిష్పత్తి కౌంట్ పెరగడంతో పాటు ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోతుంది.

తీవ్రమైన డెంగీ (సివియర్ డెంగీ) కేసుల్లో : అంతర్గత అవయవాల్లో రక్తస్రావం కారణంగా బాధితుడు తీవ్రమైన షాక్‌కు గురవుతాడు. ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాసప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. తీవ్ర రక్తస్రావంతో బాధితుడు స్పృహకోల్పోవచ్చు లేదా పాక్షిక స్పృహలో ఉండవచ్చు. మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో కీలకమైన అవయవాలు పనిచేయకుండా పోవచ్చు.

నిర్ధారణ పరీక్షలు :

● సీబీపీ ప్రతి 24 గంటలకు ఒకసారి చేయాలి. ● నిర్ధారణ కోసం డెంగీ ఎన్ఎస్1 యాంటీజెన్ పరీక్ష అవసరం కావచ్చు.

● డెంగీ ఐజీఎమ్ అనే పరీక్ష కూడా చేయాలి. కొన్ని అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ రిపోర్టులు వచ్చేందుకు పట్టే సమయం కూడా ఎక్కువే కాబట్టి డాక్టర్లు అవి వచ్చే వరకు ఆగకుండా... లక్షణాలను బట్టి చికిత్స అందించడం ప్రారంభిస్తారు.

● పై పరీక్షలతో పాటు ఇప్పుడు ఐపీఎఫ్ (ఇమ్మెచ్యూర్ ప్లేట్‌లెట్ ఫ్రాక్షన్) అనే అత్యాధునిక పరీక్ష అందుబాటులో ఉంది. ఇది ప్లేట్‌లెట్లను ఎప్పుడు, ఎంత పరిమాణంలో ఎక్కించాలో తెలుసుకోవడంతో పాటు మరెన్నో అంశాలు తెలుసుకోడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

నివారణ ఇలా...

అన్ని వ్యాధుల్లోలాగే డెంగీలోనూ చికిత్స కంటే నివారణ ఎంతో మేలు. డెంగీని కలిగించే టైగర్ దోమ పగటిపూటే కుడుతుంది. దీని సంతానోత్పత్తి మంచి నీటిలోనే. ఈ ప్రక్రియకు పదిరోజుల వ్యవధి పడుతుంది. కాబట్టి వారంలోని ఏదో ఒక రోజు ఇంటిలోని నీటిని పూర్తిగా ఖాళీ చేసి డ్రై డే గా పాటిస్తే, దీని జీవితచక్రానికి విఘాతం కలిగి ప్రత్యుత్పత్తికి అంతరాయం ఏర్పడుతుంది.

● ఇళ్ల మూలలూ, చీకటి, చల్లటి ప్రదేశాలే టైగర్ దోమల ఆవాసం. ఇల్లంతా వెలుతురు, సూర్యరశ్మి ధారాళంగా వచ్చేలా చూసుకోవడంతో పాటు, దోమలు రాకుండా తలుపులకు, కిటికీలకు మెష్ అమర్చుకుంటే...ఒక్క డెంగీ దోమలే కాకుండా...మలేరియా, ఇతర వ్యాధులకు గురి చేసే దోమల్నీ నివారించినట్లు అవుతుంది.

● టైగర్ దోమ పెద్దగా ఎత్తుకు ఎగరలేదు. అందువల్ల కాళ్లు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులతో, ఫుల్‌స్లీవ్‌తో చాలావరకు రక్షణ కలుగుతుంది. ● నిల్వ నీటిలోనే దోమ గుడ్లు పెడ్తుంది కాబట్టి కొబ్బరి చిప్పలు, డ్రమ్ములు, బ్యారెల్స్, టైర్లు, కూలర్లు, పూలకుండీల కింద పెట్టే ప్లేట్లు మొదలైన వాటిల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. అలాగే వాడని డ్రమ్ముల్ని బోర్లించి ఉంచాలి.

● దోమలను తరిమివేసేందుకు మస్కిటో రిపలెంట్స్ వాడవచ్చు.

డెంగీలో మరింత ప్రమాదకరమైన కొన్ని లక్షణాలివి...

● ప్లేట్ లెట్స్ తక్కువ కావడంతో అంతర్గత అవయవాలలోకి రక్తస్రావం అయ్యే ప్రమాదంతో పాటు ఒంట్లోకి నీరు చేరడం, సివియర్ డీహైడ్రేషన్‌కు గురికావడం జరగవచ్చు. ● కొందరిలో హీమోగ్లోబిన్ కాన్సంట్రేషన్ పెరుగుతుంది. హెమటోక్రిట్ పెరుగుతుంది. దీనివల్ల రక్తం గడ్డకట్టదు. రక్తపోటు పడిపోతుంది. లివర్ ఎన్‌లార్జ్ అయి, అది దెబ్బతినే ప్రమాదముంటుంది. గుండెస్పందనలు నిమిషానికి 60 కంటే తక్కువకు కూడా పడిపోవచ్చు. ఇలా గుండె స్పందనలు తగ్గినప్పుడు బాధితుల్ని ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచాల్సి వస్తుంది. బ్లీడింగ్, ఫిట్స్ వల్ల మెదడు దెబ్బతినే ప్రమాదమూ ఏర్పడవచ్చు. వ్యాధినిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పూర్తిగా దెబ్బతినడానికీ అవకాశముంది.

టీకా ఉందిగానీ...

ప్రస్తుతం డెంగీకి టీకా (వ్యాక్సిన్) అందుబాటులో ఉన్నప్పటికీ ఇది అందరూ తీసుకునే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. గతంలో ఓసారి డెంగీకి గురైన వారికి మాత్రమే టీకా ఇవ్వాలి. ఎందుకంటే రెండోసారి వచ్చే డెంగీ రావడం రావడమే చాలా ప్రమాదకరంగా ఉండి ప్రాణాపాయమూ కల్పించవచ్చు. కాబట్టి ఆ పరిస్థితిని నివారించేందుకు ఒకసారి డెంగీ వచ్చినవారికి మాత్రమే టీకా ఇస్తారు.

డెంగీ వస్తే ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. కొందరిలో మినహాయించి అది అందరిలోనూ ప్రమాదకరం కాదు. కాకపోతే గర్భిణులు, చిన్నారులు, పెద్దవయసు వారికి డెంగీ సోకినప్పుడు అది తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది.

చికిత్స...

డెంగీ అన్నది వైరస్ కారణంగా వచ్చేది కాబట్టి దీనికి నిర్దిష్టంగా మందులేమీ ఉండవు. అందువల్ల లక్షణాలకు మాత్రమే చికిత్స (సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్) ఇస్తారు. అంటే... అవసరమైనప్పుడు రక్తనాళం ద్వారా ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించడం, అవసరాన్ని బట్టి రక్తాన్ని, ప్లేట్‌లెట్స్‌ను, ప్లాస్మా ఎఫ్ఎఫ్‌పి (ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా) ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ ప్లేట్‌లెట్స్ కౌంట్ 20 వేల నుంచి 15 వేలు లేదా అంతకంటే తక్కువకు పడిపోతేనే ప్లేట్‌లెట్స్ ఎక్కించాలి.



డా॥ రవీంద్ర కుమార్
కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

పిన్‌వార్మ్ / థ్రెడ్ వార్మ్ ఇన్ఫెక్షన్ అంటే...?



కొందరు చిన్నారుల్లోని ప్రైవేట్ ప్రాంతాల్లో సన్నటి దారాల్లాంటి క్రిములు కనిపిస్తుంటాయి. మూత్ర ద్వారం నుంచి వస్తున్నట్లు కనిపించే ఇవి నిజానికి మల ద్వారం నుంచి వస్తుంటాయి. అవయవ నిర్మాణపరంగా (అనటామికల్‌గా) మూత్ర విసర్జన ప్రాంతం (యురెత్రా)... మల ద్వారానికి దగ్గరగా ఉండటంవల్ల ఇవి మూత్ర ద్వారం నుంచి వస్తున్నట్లు అనిపిస్తుంటాయి. సన్నటి దారాల్లాంటి ఆకృతిని బట్టి వాటిని థ్రెడ్‌వార్మ్స్ లేదా పిన్‌వార్మ్స్ అంటారు. ఈ ఇన్ఫెక్షన్‌ను 'ఎంటిరోబియాసిస్' అని కూడా చెబుతారు.

యుక్తవయసుకు వచ్చిన (అడల్ట్) పిన్‌వార్మ్స్ పెద్ద పేగుల్లో నివాసముంటాయి. ప్రతి అడల్ట్ జీవి 10,000 గుడ్లు పెడుతుంది. రాత్రివేళల్లో ఆడ పిన్‌వార్మ్ పెద్దపేగు (కోలన్) నుంచి మలద్వారం (రెక్టమ్) ద్వారా బయటకు వచ్చి పిరుదుల ప్రాంతంలో గుడ్లను వదిలేస్తుంది. ఆ గుడ్లు పిరుదుల మీద, మలద్వారం పరిసరాల్ని అంటిపెట్టుకుని ఉంటాయి. కొన్ని గుడ్లు గాల్లోకి కూడా వ్యాపిస్తాయి. వాటి నుంచి బయటకు వచ్చిన లార్వాలు బయటకు పిరుదులు, మలద్వారం, మూత్రద్వారం దగ్గర తచ్చాడుతుంటాయి. దురద కారణంగా పిల్లలు అక్కడ గీరుకున్నప్పుడు అవి గోళ్లలోకి చేరుతాయి. అవే చేతుల్ని నోట్లో పెట్టుకున్నప్పుడు అవి కడుపులోంచి మళ్లీ పెద్ద పేగుల్లోకి చేరి... ఇలా జీవిత చక్రాన్ని కొనసాగిస్తుంటాయి. వాటి లైఫ్ సైకిల్ పూర్తి కావడానికి 4-6 వారాలు పడుతుంది.

వ్యాప్తి ఇలా...

పిల్లలు ఆడుకునే బొమ్మలు, బెడ్ షీట్స్, తువాళ్లు, లోదుస్తులు, టాయిలెట్ సీట్స్ ద్వారా తేలిగ్గా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. మరీ చిన్నపిల్లల్లో వాడిన డయపర్స్‌ను పెద్దలు ముట్టుకున్న తర్వాత వేరే పిల్లలను పట్టుకున్నప్పుడు కూడా వ్యాప్తి చెందే అవకాశాలుంటాయి. అయితే ఈ పిన్‌వార్మ్ ఇన్ఫెక్షన్ పెంపుడు జంతువుల (పెట్స్) ద్వారా ఇతరులకు వ్యాపించదు.

నివారణ చర్యలివి...

● పిల్లలకు ప్రతిరోజూ రెండుపూటలా స్నానం చేయించాలి. ● పిల్లలు తరచూ చేతులు శుభ్రంగా కడుక్కునేలా తల్లిదండ్రులు అలవాటు చేయాలి. ముఖ్యంగా మలవిసర్జన తర్వాతా, మట్టిలో ఆడిన తర్వాత పిల్లలు శుభ్రంగా చేతులు కడుక్కునేలా చూడాలి. ● పిల్లల గోళ్లు ఎక్కువగా పెరగకుండా వాటిని ఎప్పటికప్పుడు కత్తిరిస్తుండాలి. ● పిల్లలు తమ గోళ్లు కొరక్కుండా చూడాలి. గోళ్లు కొరికే అలవాటు ఉంటే మాన్పించాలి. ● ఇంట్లో ఎవరికైనా పిన్‌వార్మ్ ఇన్ఫెస్టేషన్ ఉంటే వాళ్లతో పాటు మిగతావాళ్లూ చికిత్స తీసుకోవాలి. లేకపోతే ఇది తరచూ తిరగబెడుతుండే అవకాశాలు ఎక్కువ.

చికిత్స... మెబెండజోల్, ఆల్బెండజోల్, పెరెంటల్ పామోయేట్ అనే మందుల్ని తగిన కోర్సులుగా ఇవ్వడం ద్వారా దీన్ని పూర్తిగా నయం చేయవచ్చు.

పిల్లల్లో పొరబోయిందా? గొంతులో ఏదైనా ఇరుక్కుందా?

పిల్లలు తినే సమయంలో వారి గొంతులో ఏదైనా ఇరుక్కున్నపుడు పొర పోయిందని పెద్దలు అంటుంటారు. తిన్న ఆహారం కిందికి కదలడం కోసం తలపై తడుతుంటారు. కానీ గొంతులో ఇరుక్కున్న ఆహారంగానీ లేదా నాణెంలాంటి వస్తువుగానీ ఊపిరితిత్తుల్లోకి వెళ్లే వాయునాళంలోకి పోతే చాలా ప్రమాదం. ఇలా ఆహారం ఇరుక్కున్నా లేదా ఏదైనా వస్తువు గొంతులో ఇరుక్కున్నా హాస్పిటల్‌కు వెళ్లేలోపు ఈ కింద పేర్కొన్న సూచనలు పాటించాలి.

● పిల్లల నోరు బాగా తెరిపించి, నాలుక బాగా చాపేలా చేసి, గొంతులోకి వేళ్లుపోనిచ్చి చేతికి ఏదైనా తగులుతుందేమో చూడాలి. తగిలితే వెంటనే బయటకు తీసేయాలి. ● పిల్లాడి వెనక పెద్దలెవరైనా నిల్చుని, వారి రెండు చేతుల్నీ పొట్టచుట్టూ బిగించి, అకస్మాత్తుగా చేతుల్తో పట్టుబిగుస్తున్నట్లుగా కదిలించాలి. ఇది క్రమపద్ధతిలో (రిథమాటిక్‌గా) చేస్తుండాలి. దాంతో పొట్ట దగ్గర ఒత్తిడి పెరిగి, గొంతులో ఇరుక్కున్నది బయటకు రావచ్చు. దీన్ని హీమ్‌లిచ్ మెనోవర్ అంటారు.



● ఇదే గనక చాలా చిన్నపిల్లల్లో / పసిపాపల్లో చేయాల్సి వస్తే... పెద్దలు కుర్చీలో కూర్చుని, చిన్నారులు తలకిందులుగా ఉండేలా, వాళ్లను తమ కాళ్లపైన బోర్లా పడుకోబెట్టాలి. ఇలా పడుకోబెట్టాక, చిన్నారుల వీపుపై అకస్మాత్తుగా ఒత్తిడి కలిగేలా నొక్కాలి. ఇది ఎలా జరగాలంటే... చిన్నారుల నడుము నుంచి వారి రెండు భుజాల మధ్య ప్రాంతంలో మృదువుగా ఒత్తిడి కలిగేలా కదిలిస్తుండాలి. ఇది కూడా క్రమపద్ధతిలో (రిథమాటిక్‌గా) చేయాలి. ఒకవైపు పొట్ట మీద పెద్దల కాళ్ల ఒత్తిడీ, మరోవైపు వీపు మీద చేతుల ఒత్తిడి కారణంగా గొంతులో అడ్డు పడ్డ పదార్థం బయటకు వచ్చే అవకాశం ఉంది. ● ప్రథమ చికిత్సగా ఇవి చేస్తూ... వీలైనంత త్వరగా పిల్లల్ని హాస్పిటల్‌కు తరలించాలి. ఈ ప్రక్రియలతో గొంతులో ఇరుక్కున్నవి బయటకు వస్తే సరి. లేదంటే హాస్పిటల్‌లో అవసరాన్ని బట్టి ఎండోస్కోప్ వాడి, ఇరుక్కున్న పదార్థాన్ని డాక్టర్లు బయటకు తీస్తారు.